www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 15 అక్టోబర్ 2025

5



కోనసీమ

భారీ వర్షాలకు నేలకొరిగిన వరిచేలు


వేళయ్యపేట వద్ద నేలకొరిగిన చేలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నైరుతి రుతుపవనాలు ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపిలేని వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీచాయి. దీంతో పలు చోట్ల వరిచేలు నేలకొరి గాయి. భారీ వర్షంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉదయం నుండి బయటకు వెళ్లేందుకు కూడా వర్షం తెరిపు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఇక్కట్ల పాలయ్యారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

ఉప్పునీటితో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- చనిపోయిన ఒక్కో కొబ్బరి చెట్టుకు
- రూ.10 వేలు పరిహారం చెల్లించాలి

సిపిఎం బృందం పర్యటనలో దడాల సుబ్బారావు


ఉప్పునీటి వల్ల చనిపోయిన కొబ్బరి తోటలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి - రాజోలు

శంకరగుప్తం డ్రెయిన్ నుంచి వచ్చే ఉప్పునీటి వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కొబ్బరి చెట్లను కోల్పోయిన రైతులకు ఒక్కో చెట్టుకు రూ.10 వేలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం కేశనపల్లిలో సిపిఎం బృందం పర్యటించింది. కేశనపల్లి ఉప్పుటేరు వల్ల నష్ట పోయిన కొబ్బరి తోటలను బృందం పరిశీలించింది. అనంతరం దడాల సుబ్బారావు మాట్లాడుతూ మలికిపురం మండలం కేశనపల్లి, శంకరగుప్తం, చింతల మోరి ప్రాంతాల్లో ఉప్పునీరు వల్ల పంటలను కోల్పోయారని తెలిపారు. శంకరగుప్తం డ్రెయిన్ వల్ల ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ డ్రెయిన్లో కొంత దూరం లోతుగా డ్రెడ్జింగ్ చేశారు. సుమారు 8 కిలోమీటర్ల డ్రెడ్జింగ్ చేయకుండా వదిలేశారు. డ్రెడ్జింగ్ చేసిన చోట సముద్రపునీరు చేరి నిల్వ ఉండిపోయింది. ఈ నీరు భూమిలో ఇంకిపోవడంతో భూగర్భజలాలు ఉప్పునీరుగా మారాయని, ఫలితంగా కొబ్బరి చెట్లు చనిపోయాయని తెలిపారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. డ్రెడ్జింగ్ పనులను తగు మోతాదులోనే పూర్తి చేయాలన్నారు. ఎక్కువ లోతు తవ్వకూడదన్నారు. చెక్‌డ్యామ్‌లను నిర్మించి ఉప్పునీటి తీవ్రతను తగ్గించాలన్నారు. దీని కోసం జిప్సమ్‌ను రైతులకు ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రాంతాల్లో తాగునీటి కొరత కూడా చాలా ఎక్కువగా ఉందన్నారు. పేదలు సైతం తాగునీరు నీరు కొనుక్కునే దుస్థితి వచ్చిందన్నారు. తక్షణమే ప్రభుత్వం తాగు, సాగు నీరు సరఫరా చేయాలన్నారు. లోతుగా డ్రెడ్జింగ్ చేయాలని ఎవరు సిఫార్సు చేశారో పరిశీలించాలన్నారు. నిపుణుల కమిటీని ఈ ప్రాంతానికి పంపి సమగ్ర సర్వే చేసి జరిగిన తప్పును సరిదిద్దాలన్నారు. పంటలను కాపాడేందుకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతంలో ఒఎన్‌జిసి విరివిగా బావులు తవ్వి వాటిని ఇసుకతో నింపకుండా వదిలేయడంతో భూమి కుంగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నివారణ చర్యలు చేట్టాలన్నారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, తాడి శ్రీరామ్మూర్తి, సిహెచ్.సూర్యప్రకాష్, గెడ్డం సాయిబాబు, సఖిలే సూర్యనారయణ, కారుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పుటేరును పరిశీలిస్తున్న సిపిఎం బృందం

పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

పాడి పరిశ్రమ అభివృద్ధికి పోషక విలువలు కలిగిన ప్రోటీన్ టోటల్ మిక్సర్ రేషన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికా రులు జిల్లా సహకార శాఖ సిబ్బందితో సంయుక్తంగా సమావేశం నిర్వహించి పాల దిగుబడి పెంపే దిశ గా మిక్సిడ్ దాణా సరఫరాకై కార్యాచరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముందుగా సంఘాల పరిధిలో గేదెల యూనిట్లను గుర్తించి ఆ ప్రకారం ముందుగా కంపెనీల ద్వారా ఎంపిక చేసిన టెండర్లకు అనుగుణంగా దానాలు ఆయా సహకార సంఘాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడినుంచి పాడి రైతులు కొనుగోలు చేసుకుని తమ పశువులకు పోషక విలు వలు కలిగిన దాణాను అందించి అధిక పాల దిగుబడిని పొందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవ సాయ యాంత్రీకరణ వచ్చిన తర్వాత పాడిపరిశ్రమ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ యంత్రాల కోత వల్ల ఎండుగడ్డి దొరకని పరిస్థితి ఏర్పడి పాడి రైతులు పశుగ్రాసం కోసం ఇబ్బందులు పడు తున్నా రన్నారు. అధిక ధరను వెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లా యం త్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో పాడి రైతులకు తక్కువ ధరలకు పాడి రైతులకు దాణాను అందిం చే దిశగా వ్యవసాయ సహ కార సహకార పరపతి సంఘాలు ద్వారా లాభాపేక్ష లేకుండా సరస మైన ధరకు సరఫరా చేసేందుకు కషి చేస్తున్నా మన్నా రు. తాజాగా పశుదాణాను తయారు చేసే సంస్థలతో మాట్లాడి తక్కువ ధరకు నాణ్యమైన పశు దాణాను పాడి రైతులకు అందించేలా ఒప్పందం చేసుకునే దిగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతాంగానికి సేవలందించే సొసైటీల ద్వా రా ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయని ఆ సొసైటీల ద్వారానే పశుదాణాను కూడా పాడి రైతులకు అందు బాటులోకి తేవాలన్నదే తమ ఉద్దేశ్యం అన్నారు. దీనిపై సహకార సంఘ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఏడు నియోజక వర్గాల పరిధిలో తొమ్మిది ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘాలతో సంబంధిత దాణా తయారీ పరి శ్రమలతో ఇప్పటికే సంప్రదిం పులు జరిపినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎరువులు అధికంగా విక్రయించే 9 సొసైటీల ద్వారా దాణాను కూడా విక్రయించాలని నిర్ణయించారన్నారు. ఈ మేరకు మొదటి దశలో ఏడు నియోజ కవర్గాల్లోని 9 సొసైటీల్లో పశుదాణాను ఏర్పాటుచేసే విధంగా ప్రణా ళికలు సిద్ధం చేసా మన్నారు. సమీకృత దాణాలో అన్ని రకాల మినరల్స్ ఉండేవిధంగా పదార్థాలు ఉంటా యన్నారు. 8 నుంచి 10 లీటర్ల పాలిచ్చే పశువులు సమీకృత దాణా రోజుకు 2 కిలోల చొప్పున పెడితే సుమారు లీటరు నుంచి అరలీటరు వరకు పాలు పెరిగే అవకా శం ఉందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు డిడి కె.మూర్తి, ఎడి ఉమా మహే శ్వర్‌రెడ్డి సహకారసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాల అదనపు భవనానికి రూ.30లక్షల విరాళం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

హైదరాబాద్‌కు చెందిన మెగా వైడ్ సంస్థ అధినేత డాక్టర్ రాజా మొగిలి అమెరి శెట్టి బండారులంక జడ్‌పి ఉన్నత పాఠశాలకు అదనపు భవనం నిమిత్తం రూ.30 లక్షలు విరాళంగా ఇచ్చారని గ్రామ సర్పంచ్ పెనుమల సునీత తెలి పారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లా డుతూ గ్రామానికి చెందిన పేరి శ్రీనివాసశర్మ కృషితో దాత నుంచి ఈ విరాళం వచ్చిందని అన్నా రు. బండారులంక టిడిపి అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్ ఆధ్వర్యంలో శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, నాయకులు పెనుమాల ఏడు కొండలు ఈ విషయం స్థానిక ఎంఎల్‌ఎ ఆనంద రావుని కలసి అంచనా రూ.43 లక్షలు అని తెలియ జేశామని అన్నారు. ఈ సంరద్భంగా దాత ఇచ్చిన రూ.30 లక్షలకు మిగిలిన రూ.13 లక్షలు మంజూరు చేశారన్నారు. పనులు వెంటనే ప్రారంభించాలని సర్పంచ్‌ని ఎం ఎల్‌ఎ ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఎంఎల్‌ఎ ఆనందరావు వివరాలు తెలియజేసిన సర్పంచ్

ఉపాధి హామీపై గ్రామసభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా కార్మికులకు పనులు కల్పించేనందుకు గ్రామ సభ నిర్వహించారు. వచ్చే ఏడాదికి రూ.66 లక్షలు పనులు గుర్తించినట్లు ఎపిఒ కె.లక్ష్మి గణపతి సభలో తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు, వార్డు సభ్యులు, జెఇ ఎం.ఈశ్వరరావు, మేట్లు, ప్రజలు, విఒలు, కార్య దర్శి సబ్బెల్ల ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పునరుద్ధరణ కోసం కొనసాగిన దీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్ స్టాండ్ ను వెంటనే పునరుద్ధరించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవి కుమార్ చేస్తున్న దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమైఖ్యాంధ్ర శిబిరం నందు రవి కుమార్ రిలే దీక్ష మంగళవారం నాలుగో రోజుకు చేరింది. రిలే దీక్షకు అయినాపురం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బరగట వర ప్రసాద్, నీలం చినబాబు, యడ్ల చిట్టిబాబు, బడుగు రాంబాబు, గూటం నానాజీ, కన్నిడి వెంకట రమణ, మెండి దుర్గా ప్రసాద్, జంగా నాగేశ్వరరావు, కాశి మూర్తి(డప్పు), బీర బాలకృష్ణ, మెండి కృష్ణ బాబు సంఘీభావం తెలిపారు.


పంటలను తిలకిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రకృతి సేద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటలను ఆహారంగా వినియోగిస్తూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని ఆల మూరు ఎడిఎ సిహెచ్‌కెవి.చౌదరి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యా లయం వద్ద ఆయన ఆధ్వర్యంలో పలువురు రైతులు ప్రకృతి సేంద్రీయ ఎరువులతో పం డించిన వివిధ రకాల ఆకుకూరలు, బియ్యం, బొప్పాయిలతో క్షేత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దీంతో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయా ప్రకృతి పంటలను ఆసక్తిగా తిలకిస్తూ వాటిని కొను గోలు చేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతంగా పెరిగే తీరును, కీటకాలు సమస్య తగ్గే విధానాన్ని, రైతులకు వస్తున్న ఆర్థిక లాభాలను అడిగి తెలుసు కున్నారు. రైతులను ప్రోత్స హిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత విస్తరి ం చడానికి రైతులకు మరిన్ని సలహాలు సూచ నలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఎంపిడిఒ ఎ.రాజు, ఎంఇ బి.అప్పాజీ, ఎఒ బి.మీనా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే గ్రామాలు ప్రగతి సాధిస్తాయ ని జిల్లా పంచాయతీ అధికారిణి డి.శాంతాలక్ష్మి సూచించారు. గంగలకురు అగ్రహారంలో సోమవారం స్వచ్ఛతపై ఆకస్మిక క్షేత్రస్థాయి పరిశీలనకు సందర్శించి ఇంటింటికి వెళ్లి గృహిణిలను కలసి స్వచ్ఛత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పడవేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్‌డి.మౌనిక సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.


తనిఖీ నిర్వహించిన జిల్లా పంచాయతీ అధికారిణి డి.శాంతాలక్ష్మి

జిఎస్‌టి 2.0పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - మండపేట

స్థానిక లైన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో మండపేట నియోజక వర్గ స్థాయిలో సూపర్ జిఎస్‌టి, సూపర్‌సేవింగ్స్ అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జిఎస్‌టి2.0 వలన దేశవ్యాప్తంగా కోట్లాది మంది మధ్య, పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. జిఎస్‌టి తగ్గింపు వలన నిత్యావసర వస్తువులు, ఆరోగ్య ఉత్పత్తులు, టివిలు పేదలకు అందుబాటు ధరలకు లభిస్తాయని వివ రించారు. సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రి ధరలపై పన్ను తగ్గింపు వలన భవన నిర్మాణరంగం ఊపు అందు కుంటు ందన్నారు. జిఎస్‌టి అమలు జరిపే అమ్మకం దారులని ఈ అవగాహన సమావేశానికి ఎందుకు పిలవ లేదని ఎం ఎల్‌ఎ వేగుళ్ల వాణిజ్య, సేల్స్ అధికారులను నిలదీశారు. జిఎస్‌టి ప్రకారం ధరలు తగ్గించి అమ్మకం జరగకపోతే వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు. దుకాణాల వద్ద జిఎస్‌టి తగ్గింపు ధరలతో బోర్డులు ఏర్పాటు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పతివాడ నూకదుర్గా రాణి, కోన సత్యానారాయణ, నల్లమిల్లి వీరెడ్డి, ఎంపిపి ఉండమట్ల వాసు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు వర ప్రకాశ్, పిల్లి గణేష్, కూటమి శ్రేణులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వాణిజ్య పన్నుల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

ఉల్లాస్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర-ఉల్లాస్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని నోడల్ అధికారి విజయభాస్కర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయం సమావేశపు హాలు నందు మంగళవారం మెప్మా సిటీ మిషన్ మేనేజర్ యస్.భాస్కర్ ఆధ్యర్యంలో అక్షరాంధ్ర-ఉల్లాస్ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమానికి విజయభాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు చెందిన రిసోర్స్ పర్సన్ లలో విద్యావంతులను వాలంటీర్ టీచర్లుగా ఎంపిక చేశా మన్నారు. వీరు స్లమ్ ఏరియాలలోని నిరక్షరాస్యులు సులభరితిలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు 14 రకాలైన స్టడీ మెటీరియల్ అందిస్తారన్నారు. వీరు శిక్షణా ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని వినియోగించి అక్షరాస్యులుగా తయారు చేసేందుకు రూపొం దించిన వర్క్ బుక్స్, గైడ్స్ వయోజన విద్యాబోధనకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ వాలంటీర్ శిక్షణకు 203 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శిక్షణకు హాజరైన వాలంటీర్ టీచర్లు


పూజలు చేస్తున్న ఎన్‌వి.రమణ దంపతులు

భీమేశ్వరుని దర్శించుకున్న మాజీ సిజెఐ ఎన్‌వి.రమణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పంచారామ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంను మంగళవారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి.రమణ దర్శించుకు న్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామికి, శ్రీ మాణిక్యమ్మకు రమణ దంపతులు పూజలు నిర్వహించారు. అనం తరం వేద పండితులు ఆశీర్వ చనాలు అందు కున్నారు. ఆయనకు అధికారులు తీర్థప్ర సాదా లు, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపిక అందజేశారు.

జీవనశైలి, ఆహారపు అలవాట్లతో గుండెపోటు

ప్రజాశక్తి - కలేశ్వరపురం

ప్రస్తుతం ఉన్న జీవనశైలి ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్లే వయసుతో సంబంధం లేకుండా అనేకమంది గుండెపోటుకు గురవుతున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ రత్నకుమారి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధార్థ కళాశాలలో హృదయస్వాస కోసం పునర్జీవన చర్యపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి, అంగర మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ జె మల్లికార్జు నుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామా రావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి ఎంఎల్‌హెచ్‌పి ఎన్.దేవి, కాలేజీ కరస్పాండెంట్ వాకా పరమేశ్వ రరావు, అధ్యాపకులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండెపోటుకు గురైన సందర్భాలలో ప్రాథమిక చికిత్స అందించడంలో ఈ హృదయ శ్వాస కోశ పునర్జీవన చర్య పట్ల అవగాహన తోడ్పడుతు ందన్నారు. ఈ చర్య వల్ల పూర్తి వైద్యసహాయం అందే లోపు గా ప్రాణాలను కాపాడవచ్చునని, మెదడును రక్షించవచ్చని అవయవాలకు జీవనాధారం కల్పించ వచ్చునని తెలిపారు.


సిద్ధార్థ కళాశాలలో అవగాహనా కార్యక్రమం

'యర్రంశెట్టి'కి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - రాజోలు:

ఉన్నత విద్యా విభాగంలో ఉత్తమ అధ్యాపకునిగా మలికిపురం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రానిక్స్, ఫిజి క్స్ అధ్యాపకుడు డాక్టర్ విజయ్ సత్యప్రసాద్ యర్రంశెట్టి అంతర్జాతీయ గుర్తింపు పొం దారు. ఈ మేరకు ఆయన ఇటీవల విజయ వాడలో జరిగిన అంతర్జాతీయ సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతర్జాతీయ ఉత్తమ అధ్యాపకుడు పేరుతో అవార్డును ప్రముఖుల చేతులమీదుగా అందుకున్నారు. దేశ వ్యాప్తం గా ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రముఖ యూనివర్సిటీలు, విద్యా సంస్థలు నుంచి 625, అమెరికా నుంచి 75 నామినేషన్లు రాగా అందులో 125 మందికి ఆయా రంగా ల్లో అవార్డులు అందించగా.. ఉన్నత విద్యలో తాను అంతర్జాతీయ అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందని డాక్టర్ యర్రంశెట్టి చెప్పారు. అలాగే ఈ అంతర్జాతీయ సంస్థలో ఆయనకు జీవిత కాలపు సభ్యత్వాన్ని కూడా అందజేసినట్లు చెప్పారు. అతిథులు మాట్లా డుతూ నిత్యం బోధనతో పాటుగా పరిశోధ నలు చేస్తూ ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్లల్లో 22 పరిశోధనా వ్యా సాలను ప్రచు రించడం సత్యప్రసాద్ ప్రతిభని సూచిస్తుం దన్నారు.


అవార్డు అందుకుంటున్న డాక్టర్ యర్రంశెట్టి

కార్టూ'నిజం'



గరుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి13వ వార్షిక బ్రహ్మోతవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మలయప్ప అలంకరణలో గరుడవాహనంపై శ్రీనివాసుడు ఆలయం ఆలయ మాడ వీధులలో విహరించారు. ఈ సందర్భంగా కళాకారులచే ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు యాత్రి కులను అలరింప చేశాయి. ఉదయం నుంచి అర్చకులు స్వామివారికి వివిధ రకాల పూజాధి కార్యక్రమాలు నిర్వ హించారు. యాత్రికులు ఈ కార్యక్రమం తిలకించేందుకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ ముదు నూరి వెంకటరాజు, నల్లం సూర్యచకధరావు అన్ని ఏర్పాట్లు చేశారు. గరుడవాహన సేవలో ఎంఎల్‌ఎ బండారు సత్యా నందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీను, కరటూరి నరసింహారావు పాల్గొన్నారు


గరుడ వాహనంపై ఊరేగుతున్న వెంకన్న

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంఎల్‌ఎ బండారు

వెంకన్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు మంగళవారం కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరంపూజలు చేసి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆయనకు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు మరియు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఛైర్మన్ ముదునూరి వెంకట రాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా రహదారుల అభివృద్ధి, 90 టాయిలెట్ల నిర్మాణం, పా ర్కింగ్ ఏరియా లెవెలింగ్ మొదలైన పనులు పూర్తి చేశా మన్నారు. వకుళమాత అన్నదాన కేంద్రం మరి కొన్ని రోజు ల్లోనే నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో 8 ఎకరాలు పార్కింగ్ ఏరియా కోసం ఫిల్లింగ్ చేయనున్నట్లు, 54 రూములు, 4 డార్మెటరీలతో మరో పెద్ద భవనం నిర్మిం చబోతున్నట్లు తెలిపారు. వాడపల్లికి వచ్చే రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.


వెంకన్న సన్నిధిలో కుటుంబ సభ్యులతో ఎంఎల్‌ఎ బండారు


చేనేత రంగం బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని చేనేత రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. చేనేత సహకార సంఘాల అభివృద్ధికి పూర్వ వైభవం సంతరింప చేయడం, అరటి పీచు ఫైబర్ ద్వారా వినూత్న ఆలోచనలతో వస్త్రాల తయారీపై వివిధ చేనేత సహకార సంఘాలను అన్ని రకాలుగా ప్రోత్స హించాలని ఆయన చేనేత జోలి శాఖ అధికారు లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో చేనేత జౌళి శాఖ 23 చేనేత సహకార సంఘాల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం సంఘాల పనితీరు ప్రభుత్వం నుండి వివిధ రకాల బకాయిలు ప్రోత్సా హకాలు చెల్లింపు వంటి పెండింగ్ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లా డుతూ వ్యవసాయం తరువాత అత్యధిక జనా భాకు ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమన్నారు. .ఆర్థిక సహాయం, విద్యుత్ రాయితీలు, పవర్ పద్ధతులు, మార్కెటింగ్ మద్దతు, కేంద్ర పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి చర్యలు ద్వారా ఆ రంగాన్ని ప్రోత్సహి ంచాలన్నారు. కొత్త పేట నియోజకవర్గంలో అరటి సాగు ప్రాచుర్యంలో ఉండి అరటి గెల నరికిన పిదప కాండం నిరుప యోగంగా ఉంటుందని దాని ద్వారా ఫైబరు పీచు తయారు చేస్తూ వస్త్రాలను తయారు చేసేందుకు సంఘాలు ముందుకు రావాలన్నారు. అందుకు అనుగుణంగా చేనేత జౌళి శాఖ అన్ని విధాల ప్రోత్సాహం అందిం చాలన్నారు ఇప్పటికే విష్ణు అనే పారిశ్రా మికవేత్త అరటి ఫైబర్ పీచు తయారు చేసి నూతన వస్త్రాలు అరటి పీసుతో గాని చేనేత నూలు తో మిక్స్ చేసి వస్త్రాలతో కలిపి ఆకర్షణీయంగా రూపొందించేం దుకు ప్రయత్నించారని అన్నారు. ఆ దిశగా చేనేత సహకార సంఘాలను వారి సహ కారంతో అరటి ఫైబర్ పీచు సరఫరా చేస్తూ నూతన వస్త్రాల చేనేతను రాయితీలతో ప్రోత్సహించాలన్నారు. చేనే త సహ కార సంఘాలకు బకాయిల చెల్లింపు నిమిత్తం డిఒ లెటర్ రూపొందించాలనారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు తెలిపారు. రూ.4 వేలు నెలవారీ పింఛన్ 50 ఏళ్లు పైబడిన వారికి అందిస్తున్నట్లు తెలి పారు. అంగర, మండపేట, ఏడిద, నేలటూరు సంఘాలు న్యాచురల్ డయింగ్ విధానాలపై దృష్టి పెట్టాలని, అందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా యం త్రాంగం విష్ణు పారిశ్రామిక వేత్త సహకారంతో అరటి ఫైబర్ వస్త్ర తయారీకి పాటుపడాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కె.పెద్దిరెడ్డి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలు కలుషితం


ప్లాస్టిక్ వ్యర్థాలతో మామిడికుదురు పంట కాలువ


మంచినీటి ప్రాజెక్టుకు తాగునీరు అందించే మొగలి కుదురు పంటకాలువ దుస్థితి

ప్రజాశక్తి- మామిడికుదురు

ఒకప్పుడు భూగర్భ జలాలను తాగునీరుగా వినియోగించుకునేపంట కాలువలు జిల్లా లో ప్రస్తుత పరిస్థితులలో డ్రెయినేజీలుగా దర్శనమిస్తున్నాయి. మానవ స్వార్ధ ప్రయోజనాలతో భూగర్భ జలాలు కలుషితం కావడంతో కాలువల జలాలని రక్షిత మంచినీటి ప్రాజెక్టులకు మళ్లించి తాగునీరుగా వినియోగించుకునే దుక్షితి ఏర్పడింది. సాగునీటితో పాటు తాగునీరు అందించే పంట కాలువలు కొందరి బాధ్యతరాహిత్యం కారణముగా మురుగు కూపాలుగా మారి కాలుష్యం బారిన చిక్కుకుపోయాయి జిల్లాలో లక్షలాది మంది దాహార్తిని తీరుస్తున్న కాలువ జలాలను కొందరు స్వార్ధపరులు సామాజిక బాధ్యతను విస్మరించి కలుషితం చేస్తున్న సంబంధిత అధికారులకు పట్టకపోవడం వారి బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని జిల్లా వాసులు వాపోతున్నారు

పంటకాలువలా....డ్రెయినేజీలా..

గోదావరి సెంట్రల్ డెల్టాలో సుమారు 665 కిలోమీటర్ల పొడవునా ఇరిగేషన్ కాలువలు ప్రవహింస్తూ కోనసీమలో లక్షలాది ఎకరాలకు సాగు నీరందించడంతోపాటు ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ పడితే అక్కడ ఆక్వా సాగు విస్తరించడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యముగా వ్యవహరిస్తుండడంతో జల కాలుష్యం పెరిగిపోతుంది సెంట్రల్ డెల్టాలో మెయిన్ కాలువ 62, 660 కిలోమీటర్లు, పి.గన్నవరం కాలువ 50.370 కిలోమీటర్లు, అమలాపురం కాలువ 50.430 కి.మీ, బ్యాంకు కాలువ 138 కిలోమీటర్ల ప్రవహిస్తున్నాయి ఈ కాలువల వెంబడి నివాసముండేవారు వ్యర్ధాలను కాలువల్లో పడేస్తున్నారు మరి కొందరైతే ఇళ్లలో వాడకం నీరు, టాయిలెట్లకు సంబంధించిననీరు గొట్టాలను నేరుగా కాలువల్లోకి ఏర్పాటు చేస్తున్నారు కాలువల చెంతనే ఉంటున్న వ్యాపారులు చెత్తను కాలువల్లోకి విసిరేస్తున్నారు కాలువలు మూసివేసే వేసవి సమయంలో డ్రెయినేజీలకంటే అధ్వానంగా ఈ కాలువలు దర్శనమిస్తున్నాయి. పశువులను కాలువల్లో కడగడం, బట్టలు ఉతకడం జంతు కళేబరాలు వదలడం, కాలువ గట్ల మీద మలవిసర్జన వల్ల, కాలువ జలాల్లో ప్రమాదకరమైన బ్యాక్టీరి యా పెరిగిపోయిందని భూగర్భ జల వనరుల శాఖ తీర్పు చెప్పింది బ్యాక్టీరియా ప్రభావం ఉన్న నీటిని తాగడం వల్ల కలరా, కామెర్లు, అతిసార, హైపటైటిక్స్ బి వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలు తాయని ఆ శాఖ నిర్ధారించింది కాలువల్లోకి తూరలు అమర్చిన వారిపై సంబంధిత అధికారులు చర్యలు కోక పోవడం పట్ల పలు అనుమానాలు వినిపిస్తున్నాయి

రక్షిత మంచినీటి ప్రాజెక్టులకు కలుషిత నీరు

కొమరాడ రక్షిత మంచినీటి ప్రాజెక్టుకు తాగునీరు సరఫరా చేసె మానేపల్లి చానల్లోకి నాగు లంక, మానేపల్లి, పెదపట్నం గ్రామాలలో నివాసాల నుంచి వ్యర్థాలు కాలువల్లోకి పడవేస్తున్నారు ఈదరా డకు మంచినీటి ప్రాజెక్టుకు తాగునీరు అందించే తాటిపాక ఈదరాడ ఛానల్ నగరం, తాటిపాక పరిధిలో మరింత దుర్భరంగా ఉంది ములికిపల్లి మంచినీటి ప్రాజెక్టుకు సరఫరా అయ్యే తాటిపాక ఛానల్ తాటి పాక ఇరిగేషన్ కార్యాలయమునుంచి జగ్గన్నపేట, మొగలకుదురు గెద్దాడ వంతెన వరకు పంట కాలువ ఇరువైపులా డంపింగ్ యార్డ్‌ను తలపిస్తుంది. పంచాయితీ, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల అధికారులు పొల్యూషన్ బోర్డు ఎన్విరాన్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నందున జల కాలుష్యం ఉత్పన్నమవుతుంది. తాగునీరు తాగునీటి వనరులను సంరక్షించి ప్రజల ఆరోగ్యాలు మెరుగు పరచాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంక జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిదని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాదా గంగమ్మ(75)కు ఇద్దరు కుమారులు. వేమగిరి గ్రామంలో చిన్న కుమారుడు వద్ద ఉంటుంది. మంగళవారం ఉదయం నర్సరీ కూలి పనుల నిమిత్తం వేమగిరి నుంచి కడియపులంక కాలినడకన బయలు దేరింది. మార్గమధ్యలో తెలిసిన వ్యక్తి పోతుల సత్య నారాయణ తారసపడడంతో కడియపులంక వరకు బండి ఎక్కింది. కడియపులంక వద్ద హైవే దాటు తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సత్యనారాయణ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజ మ హేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కడియం మహిళా ఎస్ఐ ధనలక్ష్మిప్రసన్న కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమకు చెందిన దొడ్డి నాగు(38) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం బావగారు మరణించడంతో మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై విజయవాడకు బయలుదేరాడు. యర్నగూడెం వద్దకు చేరుకోగానే లారీ వెనుక నుంచి వీరు ప్రయాణిస్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగు అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరోవ్యక్తిని హైవే అంబులెన్స్‌లో రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. నాగు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు

చర్చిలో చోరీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సమీపంలో గల కృష్ణునిపాలెం ఆర్అండ్ఆర్ కాలనీలో షాలోమ్ ప్రార్థన మందిరంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. చర్చి తలుపులు బద్దలు కొట్టి సుమారు రూ.లక్ష విలువైన మైక్ సెట్ బాక్సులను దొంగలించారు. మంగళవారం ఉదయం చర్చి సభ్యులు వచ్చి చూడగా తలుపు తాళాలు పగుల గొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారమిచ్చారు.

పెళ్లి పేరుతో మోసం

ప్రజాశక్తి - సీతానగరం

పెళ్లి పేరుతో యువతిని మోసం చేసిన ఘటన రాజంపేటలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజంపేటకు చెందిన పిల్లా సాయిఅన్నపూర్ణకు ఏడు నెలల క్రితం షేర్ చాట్ ద్వారా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వెలుగపల్లి గ్రామానికి చెందిన చిట్టి పైడిరాజు అనే ఒక యువకుడు పరిచయమయ్యాడు. మూడు నెలల క్రితం అతను రాజంపేటలోని అన్నపూర్ణ ఇంటికి వచ్చాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో ఆమె తల్లి వద్ద దాచుకున్న రూ.5లక్షలు తీసుకున్నాడు. అంతేకాకుండా అన్నపూర్ణ మేనకోడలికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి, మరో రూ.2 లక్షలు, తర్వాత రూ.లక్షతో పాటు మూడు కాసుల బంగారాన్ని తీసుకుని వెళ్లిపోయాడు. మేనకోడలికి మెడికల్ టెస్టులు చేయించాలనే నెపంతో రెండుసార్లు తిరుపతి, హైదరాబాద్‌లకు తీసుకెళ్లాడు. అనంతరం, కాల్ లెటర్ ఇంటికి వస్తుందని చెప్పాడు. సెప్టెంబర్ 18న ఆమె మేనకోడల్ని, మరో యువకుడిని విజయవాడలో ఉద్యోగంలో జాయిన్ చేయడానికి తీసుకుని వెళతానని చెప్పాడు. అక్కడ నుండి ఫోన్ మాట్లాడడానికి కుదరదని, తాను వారిని దింపేసి తిరిగి వస్తానని చెప్పి ఉడాయించాడు. అన్నపూర్ణ మేనల్లుడికి జాబ్ ఇప్పిస్తానని చెప్పి రూ.40వేలు తీసుకున్నాడన్నారు. ఈ యువకుడు మరో మహిళ నుంచి కూడా ఉద్యోగం పేర రూ.50వేలు తీసు కున్నట్టు తెలిసింది. రాజమండ్రి కాంప్లెక్స్‌లో యువ కుడిని పట్టుకుని 112కి సమాచారం అందించారు. ప్రకాశ్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, యువకుడిని సీతానగరం పోలీసులకు అప్పగించారు. బాధితురాలు అన్నపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అప్పు చెల్లించమన్నందుకు హత్య

ప్రజాశక్తి - ఏలేశ్వరం

తీసుకున్న అప్పును తిరిగి చెల్లించమని అడిగినందుకు కుత్రపన్ని హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్‌పి శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సిఐ బి.సూర్యఅప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం..గత కొంతకాలంగా ఏలేశ్వరంలో నివాసముంటున్న అడ్డతీగల మండలం డి కొత్తూరుకు చెందిన జీడి పిక్కల వ్యాపారి బొదిరెడ్డి వెంకటేశ్వర్లు(60) ఈ నెల 2వ తేది విజయదశమి నుంచి కనిపించడం లేదు. ఈ విషయమై కుటుంబ సభ్యులు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బైటకు వచ్చాయి. ఏలేశ్వరం గొల్లల మెట్టకు చెందిన రాజా రమేష్ అనే యువకుడు కోడి పందేలకు కోళ్లు పెంచడమే కాకుండా విరివిగా పందాలు ఆడేవాడు. మృతుడు వెంకటేశులుకు కోడిపందేలు ఆడే వ్యసనం ఉండటంతో రాజా రమేష్‌తో స్నేహం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మృతుడు వెంకటేశు లు రాజా రమేష్‌కు రూ.10 లక్షలు అప్పుగా ఇచ్చాడు. తిరిగి తన సొమ్ము చెల్లించమని రాజా రమేష్‌పై మృతుడు ఒత్తిడి తీసుకురావడంతో పథకం ప్రకారం హత్య చేశాడని తెలిపారు. ఈనెల రెండో తేదీన విజయదశమికి నర్సీపట్నంలో కోడిపందాలు ఆడతారని మృతుడిని రాజ రమేష్ నమ్మబలికి కారులో తీసుకెళ్లాడు. ముందే వేసుకున్న పథకం ప్రకారం మృతునికి కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చాడు. స్పృహ కోల్పోయాడని నిర్ధారించుకున్నాక విశాఖ జిల్లా కొయ్యూరు మండలం బోదరాళ్ల ఘాట్ రోడ్డు అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి నిర్మానుష్య ప్రదేశంలో బండ రాళ్లతో కొట్టి చంపేశాడు. అనంతరం మృతుని ఒంటిపై గల రూ.15 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు తీసుకుని ఏమీ తెలియనట్టు ఇంటికి వచ్చేసి ఆభరణాలను రూ.10 లక్షలకు తాకట్టు పెట్టి వేరే అప్పులు తీర్చుకున్నాడు. పోలీసులు విచారణ చేస్తున్న విషయాన్ని గమనించిన నిందితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అతని సోదరుడు ఆస్పత్రికి తరలించడంతో నిందితుడు వారం రోజులు పాటు చికిత్స పొంది సోమవారం తిరిగి వచ్చాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు నిజం వెలుగు చూసింది. నిందితుడిని వైద్య పరీక్షల అనంతరం కోర్టుకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు..


యూనియన్ సభ్యులతో పూర్ణిమారాజు

ఎన్‌టిఆర్ వైద్యసేవలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్‌టిఆర్ వైద్య సేవలను వెంటనే ప్రారంభించాలని, ఈ మేరకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయివేటు హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, అర్జున్, శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు బివిఎస్.పూర్ణిమరాజు మాట్లాడారు. ఎన్‌టిఆర్ వైద్య సేవలు అందిస్తున్న ప్రయివేటు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) నిర్ణయం ప్రకారం సేవలను రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10 నుంచి నిలిపేశారన్నారు. దీని వల్ల రోగ్లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిన వారు నానా కష్టాలు పడుతున్నారన్నారు. రూ.2,700 కోట్ల బకాయిలతో వైద్య సేవలు కొనసాగించడం ప్రయివేటు ఆసుపత్రులకు భారంగా ఉంటుందన్నారు. ఈ వైద్య సేవల అంతరాయం సాధారణ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, శివ, నాని, భాగ్యరేఖ, బిన్సి, రమణి, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, లలిత, మాధురి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


క్రీడల్లో విజేతలుగా నిలిచిన కాకరపర్రు విద్యార్థులు

క్రీడల్లో రాణిస్తున్న కాకరపర్రు విద్యార్థులు

ప్రజాశక్తి - పెరవలి

మండలం ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 9, 10 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ఐ ఆటల పోటీల్లో కాకరపర్రు ఎస్‌విఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో పాల్గొన్న 25 మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచి డివిజన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కె.శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది వారిని అభినందించారు. క్రీడా సామగ్రి కొనుగోలు నిమిత్తం ఎంఎన్‌విపిఎస్.మూర్తి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన పీడీ పి.పుల్లపరాజును పాఠశాల యాజమాన్యం సిబ్బంది గ్రామస్తులు అభినందించారు

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కీర్తి చేకూరి అన్నారు. కలెక్టరేట్‌లో వికాస ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో ఐదుగురు ఎంపికయ్యారు. విఎంఎస్(వాయుపుత్ర మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీలో ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 30 మంది హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యాలతో ప్రభుత్వం చేపట్టిన పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగం రాకపోయిన అభ్యర్థులు నిరాశ చెందరాన్నారు. ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టి, త్వరలోనే వారికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు, వికాస్ స్టాఫ్ బాబు, విఎంఎస్ కంపెనీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎంపిటిసి మాజీ సభ్యుడు నరసింహమూర్తి మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం


నరసింహమూర్తి(ఫైల్)

గోపవరం మాజీ ఎంపిటిసి సభ్యుడు అయినవిల్లి నరసింహ మూర్తి(85) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. నరసింహ మూర్తికి భార్య వెంకట సత్యవతి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నరసింహమూర్తి మృతి పట్ల మాజీ ఎంపి ఎజెవి.బుచ్చిమహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, ఎంపి టిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, గ్రామానికి చెందిన రాష్ట్ర అగ్రి మిషన్ డైరెక్టర్ అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ అయితాబత్తుల వెంకటకృష్ణారావు తదితరులు సంతాపం తెలిపారు.

ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - కోటనందూరు

నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వారి నుంచి డబ్బు వసూలు చేసిన ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. మండలంలోని బొద్దవరం గ్రామానికి చెందిన మళ్ళ మల్లేశ్వరరావు, తుని ప్రాంతానికి చెందిన కసిరెడ్డి దుర్గారత్నం లు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి వారి నుంచి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. బొద్దవరం గ్రామానికి చెందిన గెడ్డం ప్రేమకుమార్ విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి రూ.2.80 లక్షలు, ఎస్ఆర్ పేట గ్రామానికి చెందిన రుత్తల రాజు నుంచి రూ.2.80 లక్షలు, అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఎస్‌బి.పట్నం గ్రామానికి చెందిన పొట్నూరి శివకుమార్ నుంచి రూ.4.30 లక్షలు సుమారు రూ.10 లక్షలను వసూలు చేశారని అన్నారు. అయితే ఉద్యోగాలకు సంబంధించి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చి మోసం చేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

3,780 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

అక్రమంగా తరలిస్తున్న 3,780 కేజీల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏలేశ్వరం సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్ జిఆర్‌కెవి.ప్రసాద్, స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసులు కలిసి స్థానిక బైపాస్ రోడ్‌లో బి.ప్రత్తిపాడు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒక వాహనంలో 80 బస్తాల్లో అక్రమంగా తరలిస్తున్న 3780 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. బియ్యాన్ని తరలిస్తున్న పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు చెందిన నందిపాటి వీరబాబును వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పిడిఎస్ బియ్యాన్ని పిఠాపురం ఎంఎల్‌సి పాయింట్‌కి అప్పగించారు. దీనిపై డిటి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదుపై గొల్లప్రోలు అదనపు ఎస్ఐ లక్ష్మణస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్యాస్ లీకై ముగ్గిరికి గాయాలు

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని మల్లం గ్రామంలో ఓ ఇంట్లో గ్యాస్ లీకై ముగ్గురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని ఎం.వీరనాగేశ్వరరావు ఇంట్లో గ్యాస్ లీకై అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వీర నాగేశ్వరరావుకు తీవ్రగాయాలు కాగా అతని భార్య నాగలక్ష్మి, తమ్ముడు లోవరాజు గాయపడ్డారు. మల్లం పిహెచ్‌సిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చుట్టుప్రక్కల ప్రజలు మంటలను అదుపు చేశారు

గూగుల్ రాకతో మరింత అభివృద్ధి

ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గూగుల్ రాకతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీతంపేటలో సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హయెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్టేట్‌గా నిలుస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు సిఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. ఈ హబ్‌లో ఎఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూ ట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూ గుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందుతాయన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపాలెం ఎంఎల్ కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ విశాఖకు గూగుల్ రాక రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీగా రూపాంతరం చెందనుందని తెలిపారు. గూగుల్ రాకతో మరెన్నో ఐటి, టెక్, ఏఐ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తాయని, దీనివల్ల వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని, స్థానిక వ్యాపారాలు వద్ధి చెందుతాయని చెప్పారు. రవాణా, విద్యుత్, నిర్మాణ రంగాలు వేగంగా అభివద్ధి చెందుతాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, బూసి భాస్కరరావు, ధర్నాల రామ కృష్ణ, పల్లి ఏసు, సురవరపు రామకష్ణ, మూసి విష్ణు, యలమల్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొత్తపేట ఎంఎల్ఎ సత్యానందరావు


మాట్లాడుతున్న ఆర్‌డిఒ అఖిల, ఇతర అధికారులు

జిఎస్‌టి 2.0తో ప్రజలకు మేలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నూతన జిఎస్‌టి 2.0 విధానంతో భవన నిర్మాణ రంగం లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల అన్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎన్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సిహెచ్.రవి కాంత్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం, వ్యవసాయయంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్య తరగతి ప్రజలకుఅందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జిఎస్‌టి తగ్గించి నూతన జిఎస్‌టి 2.0 అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్ర మంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి.సత్యనారాయణ, మున్సి పల్ డిఇ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ సత్తిబాబు, ఎస్‌కెపిపి ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ తదితరులు పాల్గొ న్నారు.

జిఎస్‌టి 2.0తో నిర్మాణ రంగానికి ఊతం

రాజమహేంద్రవరం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్‌టి2.0తో నిర్మాణ రంగానికి ఊతం లభించిందని అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ అన్నారు. సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాల్లో మంగళవారం నిర్మాణ రంగంలోని వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాన్యుల సొంతింటి కల సాకారానికి జిఎస్‌టి సంస్కరణలు ఎంతగానో దోహదపడతాయని కమిషనర్ అన్నారు. అనంతరం భవన నిర్మాణదారుల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజవల్లీ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్(కమర్షియల్ ట్యాక్స్) ఎస్.వెంకటరమణ, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్సా అలీ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో బురిడీ

- తల్లీ, కూతురుని అదుపులో తీసుకున్న పోలీసులు
- కొవ్వూరు ముత్తూట్ ఫైనాన్స్ లో వెలుగు చూసిన ఘటన

ప్రజాశక్తి - కొవ్వూరు

నకిలీ బంగారం వస్తువులను ముత్తూట్ ఫైనాన్స్‌లోకి తీసుకువెళ్లి కుదువ పెట్టి సొమ్ములు నొక్కేద్దామనుకున్నా తల్లి కూతుళ్లు పోలీసులకు చిక్కారు. కొవ్వూరు పట్టణంలో రాయుడు హాస్పిటల్ వీధిలో కొత్తపల్లి ఝాన్సీ ఆమె కుమార్తె బిక్కి శ్వేత బుధవారం నకిలీ బంగారం తీసుకుని ముత్తూట్ ఫైనాన్స్‌కి వెళ్లారు. 56.3 గ్రాముల బరువైన ఏడు గాజులు ఒక చైన్‌ను తీసుకెళ్లారు. బంగారం తనఖాపై రుణం కావాలని అడిగారు. వస్తువులను పరీక్షించగా అవి నకిలీవని తేలింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ పి.నాగలక్ష్మి కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎఎస్ఐ గూడపాటి శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పామర్రు గ్రామంలో దేవరపల్లి సత్యవతి ఇంటో గత నెలలో చోరీ సంఘట నలో ఇద్దర్ని అరెస్ట్ చేసినటు కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా మంగళవారం తెలిపారు. తాళ్ల పొలం గ్రామానికి చెందిన పప్పుల ప్రభు కుమార్, ద్రాక్షారామ నున్న వారి వీధికి చెందిన కోడూరి వెంకటేష్ అనే ఇద్దరిని రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీ చేయబడిన బంగారం ఉంగరం , ఇత్తడి సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. కరప పిఎస్‌పరిధిలో అరట్లకట్ట గ్రామంలో ఇంట్లోకి ప్రవేశించి బంగారపు చైన్ చోరీ కేసులో పై ఇద్దరు నిందితులని అరెస్ట్ చేశామని ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 12 గ్రాముల బంగారపు చైన్‌ను స్వాధీనపరుచుకున్నారు. నిందితులను రామ చంద్రపురం కోర్టులో హాజరుపరిచి కేసును కె.గంగవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


హైకోర్టులో పిల్ సమర్పించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు

అనర్హుల నియామకంతో హైకోర్టును ఆశ్రయించిన ఉద్యోగులు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ధాన్యం సేకరణలో అర్హత లేని వ్యక్తుల నియామకంతో సివిల్ సప్లై కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ హైకోర్టును ఆశ్రయించారు. 2023 జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రోస్టర్, అర్హతలు అనుభవం ఆధారంగా ధాన్యం సేకరణ పనుల కోసం నియమించింది. అయితే ముగిసిన తర్వాత కాంట్రాక్టు పునరుద్ధరణ చేయకుండా అర్హత లేని బయట వ్యక్తుల ధాన్యం సేకరణలో భాగస్వామ్యం చేయడం చట్ట విరుద్ధమే అని, రైతులకు నష్టం కలిగించారని అని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ జారీ చేసిన (ఫెయిల్ యావరేజ్ క్వాలిటీ) నిబంధనల ప్రకారం 2024-25, మరియు నాణ్యత నిబంధనలకు ఇది విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రైట్ అప్లికేషన్ దాఖలు చేశామన్నారు. ప్రస్తుతం ఈ అంశం విచారణలో ఉండగా ప్రభుత్వం, అధికారులు ఈ విషయంపై స్పందించాలని ప్రతినిధులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్య క్షులు సిహెచ్.సతీష్ కుమార్, స్టేట్ ఉపాధ్యక్షులు జ్యోతి, స్టేట్ సెక్రటరీ ఎ.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు.